# కరెంట్ అఫైర్స్

## జాతీయం

**1.** పాకిస్థాన్‌లోని బాలాకోట్‌లో ఉన్న ఉగ్రవాద శిబిరాలపై భారత వాయుసేన 2019 ఫిబ్రవరి 26న బాంబులతో దాడి చేసిన ఘటనకు ఏ పేరు పెట్టారు? (2019 ఫిబ్రవరి 14న జరిగిన పుల్వామా ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన ఈ రహస్య సైనిక చర్యకు వైమానిక దళం కోడ్ భాషలో ఈ పేరు పెట్టింది.)

1) ఆపరేషన్ బందర్ 2) ఆపరేషన్ హాథీ 3) ఆపరేషన్ షేర్ 4) ఆపరేషన్ మోర్

**2.** నూతన, 17వ లోక్‌సభలో నరేంద్రమోదీ ప్రభుత్వం ఏ బిల్లును మొదటి బిల్లుగా ప్రవేశపెట్టింది?

1) ట్రిపుల్ తలాక్ నిషేధం బిల్లు 2) జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ బిల్లు
3) హోమియోపతి కేంద్రమండలి బిల్లు 4) కంపెనీల (రెండో సవరణ) బిల్లు

**3.** 2019 జూన్ 21న జీఎస్‌టీ మండలి ఎన్నో సమావేశాన్ని దిల్లీలో నిర్వహించారు? (కేంద్ర ఆర్థికమంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన నిర్మలా సీతారామన్ ఆధ్వర్యంలో ఇదే మొదటి జీఎస్‌టీ సమావేశం. జీఎస్‌టీ రిజిస్ట్రేషన్ కోసం సమర్పించే ధృవీకరణ పత్రాల్లో 'ఆధార్'ను కూడా ఉపయోగించేందుకు జీఎస్‌టీ మండలి అనుమతినిచ్చింది. యాంటీ ప్రాఫిటీరింగ్ అథారిటీ కాల పరిమితిని రెండేళ్లపాటు - 2021 నవంబరు వరకు పొడిగిస్తూ కౌన్సిల్ నిర్ణయం తీసుకుంది. జీఎస్‌టీ రేట్ల తగ్గింపును వినియోగదారులకు బదలాయించకుండా కంపెనీలు లబ్ధి పొందిన మొత్తంలో 10 శాతం వరకు జరిమానా విధించేందుకు ఆమోదం తెలిపింది.)

1) 32వ సమావేశం 2) 33వ సమావేశం 3) 34వ సమావేశం 4) 35వ సమావేశం

**4.** కేంద్ర కేబినెట్ ఆమోదించిన మోటారు వాహనాల (సవరణ) బిల్లు - 2019 ప్రకారం అంబులెన్స్, ఇతర అత్యవసర సేవల వాహనాలకు దారి ఇవ్వకుంటే ఎంత మొత్తం వరకూ జరిమానా విధిస్తారు?

1) రూ. 10,000 2) రూ. 15,000 3) రూ. 20,000 4) రూ. 25,000

**5.** ఇందిరాగాంధీ ప్రభుత్వం దేశంలో ఏ రోజున ఎమర్జెన్సీ విధించింది? (రాజ్యాంగంలోని ఆర్టికల్ 352 ప్రకారం అంతర్గత భద్రత ముప్పుగా మారడంతో దేశంలో అత్యవసర పరిస్థితిని విధించినట్లు అప్పటి రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ అత్యవసర పరిస్థితి 1977 మార్చి 21 వరకూ కొనసాగింది.)

1) 1974 జూన్ 25 2) 1975 జూన్ 25 3) 1976 జూన్ 25 4) 1977 జనవరి 25

**సమాధానాలు: 1-1; 2-1; 3-4; 4-1; 5-2.**

## అంతర్జాతీయం

**1.** అమెరికా నూతన రక్షణ మంత్రిగా దేశాధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎవరిని నామినేట్ చేశారు?

1) పాట్రిక్ షానహాన్ 2) రిచర్డ్ స్పెన్సర్ 3) జేమ్స్ ఫారెస్టర్ 4) మార్క్ ఎస్పర్

**2.** ప్రపంచ ప్రఖ్యాత చిత్ర నిర్మాణ సంస్థ 'వార్నర్ బ్రదర్స్' తొలి మహిళా సీఈఓగా ఎవరు ఎంపికయ్యారు?

1) ఎమ్మా ఒలీవియా 2) అమేలియా హార్టర్ 3) యాన్ సర్నాఫ్ 4) కేమిల్లా గ్రేస్

**3.** ఏ దేశ సైన్యాధిపతి అయిన సియరే మెకొన్నెన్ హత్యకు గురయ్యారు? (ఏడాది క్రితం ప్రధాని పగ్గాలు చేపట్టిన అబి అహ్మద్ పలు సంస్కరణలు చేపట్టారు. అందులో భాగంగా రాజకీయ ఖైదీలను విడుదల చేశారు. రాజకీయ పార్టీలపై నిషేధాన్ని ఎత్తివేశారు. మానవ హక్కులను ఉల్లంఘించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. సైన్యానికి, నిఘా విభాగాలకు ఈ సంస్కరణలు నచ్చకపోవడంతో వారు ప్రధానికి శత్రువులుగా మారారు. దేశంలో ఒరోమా, అంహర తెగల ప్రజల మధ్య కూడా జాతి పోరాటాలు ప్రభుత్వానికి ఇబ్బందులు కలిగిస్తున్నాయి.)

1) అల్జీరియా 2) ఇథియోపియా 3) ఈజిప్ట్ 4) లైబీరియా

**4.** ఏ గ్రహంపై భారీగా మీథేన్ వాయువు ఉన్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా ప్రయోగించిన క్యూరియాసిటీ రోవర్ గుర్తించింది? (లేజర్ స్పెక్ట్రోమీటర్ ద్వారా రోవర్ జరిపిన పరిశోధనల ప్రకారం ఈ గ్రహంపై ఉన్న వాతావరణంలో వంద కోట్లలో 21 యూనిట్ల మీథేన్ వాయువు ఉన్నట్లు అంచనా వేశారు.

1) అంగారకుడు 2) శుక్రుడు 3) గురుడు 4) శని

**5.** అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ (ఐఓసీ) నూతన ప్రధాన కార్యాలయాన్ని ఐఓసీ అధ్యక్షుడు థామస్ బాచ్ 2019 జూన్ 23న ఏ దేశంలోని లుసానెలో అధికారికంగా ప్రారంభించారు? (సుమారు రూ. 1008 కోట్లు - 145 మిలియన్ అమెరికా డాలర్లతో దీన్ని నిర్మించారు. ఆధునిక ఒలిపింక్ క్రీడలను పునరుద్ధరించి 125 ఏళ్లు అయిన సందర్భంగా ఈ భవనాన్ని ప్రారంభించారు.)

1) ఫ్రాన్స్ 2) స్విట్జర్లాండ్ 3) ఇంగ్లండ్ 4) జర్మనీ

**సమాధానాలు: 1-4; 2-3; 3-2; 4-1; 5-2.**

## రాష్ట్రీయం

**1.** బూజు పట్టిన తిండి గింజలను, మసాలా దినుసులను తింటే ఎలాంటి రుగ్మతలు వస్తాయనే అంశంపై పరిశోధనకుగాను భారత్‌కు చెందిన జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్), బ్రిటన్‌కు చెందిన అబెర్డీన్ విశ్వవిద్యాలయం ఏ రాష్ట్రాన్ని ఎంపిక చేశాయి?

1) ఆంధ్రప్రదేశ్ 2) తెలంగాణ 3) తమిళనాడు 4) కర్ణాటక

**2.** తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షుడిగా ఎవరు నియమితులయ్యారు? (ఆంధ్రప్రదేశ్ హిందూ దేవాదాయ, ధర్మాదాయ చట్టం - 1987ను అనుసరించి రాష్ట్ర ప్రభుత్వం ఈ నియామకం చేసింది. ఈయన తితిదేకు 50వ అధ్యక్షుడు.)

1) వైఎస్ సుబ్బారెడ్డి 2) వైకే సుబ్బారెడ్డి 3) వైవీ సుబ్బారెడ్డి 4) వైఎల్ సుబ్బారెడ్డి

**3.** వైద్య విద్య అధ్యాపకుల పదవీ విరమణ వయసును తెలంగాణ ప్రభుత్వం 58 ఏళ్ల నుంచి ఎంతకు పెంచింది? (దేశవ్యాప్తంగా వైద్య విద్య అధ్యాపకుల కొరతను దృష్టిలో పెట్టుకుని పదవీ విరమణ వయసును పెంచాలని గతంలోనే మోదీ ప్రభుత్వం నిర్ణయించింది. బిహార్, పశ్చిమ్ బంగాలో పదవీ విరమణ వయసు 70 ఏళ్లు, ఆంధ్రప్రదేశ్‌లో 63 ఏళ్లుగా ఉంది.)

1) 63 ఏళ్లు 2) 65 ఏళ్లు 3) 67 ఏళ్లు 4) 70 ఏళ్లు

**4.** తెలంగాణలోని 45 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ఏ రోజున లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు? (ప్రపంచంలో మరెక్కడా లేని విధంగా 139 మెగావాట్ల గరిష్ఠ సామర్థ్యం కలిగిన పంపులు, ప్రపంచంలోనే అతి పొడవైన 203 కిలోమీటర్ల సొరంగ మార్గం ఈ ప్రాజెక్టు ప్రత్యేకతలు. రోజుకు రెండు టీఎంసీల నీటిని ఎత్తిపోయగలిగిన ప్రాజెక్టు మొత్తం ప్రపంచంలో కాళేశ్వరం ఒక్కటే. ఒకే ఒక ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగునీరు, వేలాది గ్రామాలకు మంచినీరు, వందలాది పరిశ్రమలకు నీరు అందించడం ప్రపంచంలో ఇదే ప్రథమం. గోదావరి నీటిని 92 మీటర్ల ఎత్తు నుంచి వివిధ దశల్లో ఎత్తిపోసి, ఎక్కడికక్కడ ఆయకట్టుకు నీరందిస్తూ, 618 మీటర్ల ఎత్తు వరకు నీటిని పంపడం ఇదే ప్రథమం.)

1) 2019 జూన్ 20 2) 2019 జూన్ 21 3) 2019 జూన్ 22 4) 2019 జూన్ 23

**సమాధానాలు: 1-2; 2-3; 3-2; 4-2.**

## ఇతరాలు

**1.** కింది అంశాల్లో సరైనవి ఏవి?

ఎ) అయిదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని 2019 జూన్ 21న భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా నిర్వహించారు.

బి) మనదేశంలో యోగా దినోత్సవ ప్రధాన కార్యక్రమాన్ని ఝార్ఖండ్ రాజధాని రాంచీలోని ప్రభాత్ తారా మైదానంలో నిర్వహించారు. సుమారు 40 వేల మంది పాల్గొన్నారు.

సి) 'యోగా ఫర్ క్లైమేట్ యాక్షన్' అనే థీమ్‌తో అయిదో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. దీంతోపాటు భారత ఆయుష్ మంత్రిత్వ శాఖ 'యోగ ఫర్ హార్ట్' (హృదయం కోసం యోగా) అనే నినాదాన్ని కూడా ఇచ్చింది.

డి) ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ హాలులో యోగా డే సందర్భంగా 'ఓం శాంతి' అనే మంత్రం తొలిసారిగా ప్రతిధ్వనించింది. ఐరాస జనరల్ అసెంబ్లీ హాలులో ఈ తరహాలో యోగా ఉత్సవం జరగడం ఇదే ప్రథమం.

1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే 3) ఎ, బి, డి మాత్రమే 4) పైవన్నీ

**2.** కేంద్ర బడ్జెట్ ప్రతుల ముద్రణకు ముందు సంప్రదాయంగా నిర్వహించే హల్వా వేడుకను దిల్లీలోని ఆర్థిక శాఖ కార్యాలయంలో ఏ రోజున నిర్వహించారు?

1) 2019 జూన్ 20 2) 2019 జూన్ 22 3) 2019 జూన్ 24 4) 2019 జూన్ 26

**3.** ఐరాస శాంతి పరిరక్షణ ఆపరేషన్‌లో పాల్గొనేందుకు సశస్త్ర సీమాబల్ (ఎస్ఎస్‌బీ)కు చెందిన 22 మంది మహిళా సభ్యుల బృందం ఇటీవల ఏ దేశానికి వెళ్లింది? (1963లో ఎస్ఎస్‌బీ ప్రారంభమైన తర్వాత ఓ మహిళా బృందం ఇలా వెళ్లడం ఇదే తొలిసారి.)

1) కాంగో 2) కెన్యా 3) జింబాబ్వే 4) సోమాలియా

**సమాధానాలు: 1-4; 2-2; 3-1.**

**రచయిత: సీహెచ్. కృష్ణప్రసాద్**